శ్రీ వేణుగోపాలసహాయం.

శ్రీకృష్ణ తులాభారము.

—:(o):—

ఇయ్యది

శ్రీమదఖండిత మహాలక్ష్మీ ప్రసన్నులైన మహారాజరాజశ్రీ

శ్రీరాజా బొమ్మదేవర నాగన్ననాయుడు బహద్దరు

జమీందారు, శ్రీమదుత్తర వల్లూరు రాజావారి

కంకిత మొసంగబడినది.

గ్రంథకర్త:

శ్రీవారి సంస్థాన పండితుడగు

శ్రీమాన్, విద్వాన్, బాలకవి

పంచాఙ్గము వేంకట రామానుజాచార్యులు.

శ్రీమద్రక్తాక్షి వత్సర విజయదశమీ మహోత్సవ సమయంబున

శ్రీవారి సముఖమున నీకథ వచియింపఁబడి

కృతి యీయఁబడినది.

పంగిడిగూడెము.


ఏలూరు,

శ్రీ సీతారామాంజనేయ ముద్రాక్షరశాలయందు


మా. రాఘవాచార్యులవారిచే ముద్రింపబడినది.

 [1925.









భూమిక.

1932

సత్తములారా! గుణజ్ఞులును,

శ్రీమదఖండలక్ష్మీప్రసన్నులైన మహారాజరాజశ్రీ శ్రీరాజా బొమ్మదేవర నాగన్న నాయుడు బహద్దరు జమీందారువారి పోషణమున నిప్పటికి సుమారు రెండు వత్సరములనుండి యుండుటం జేసి యస్మత్కృతములై శ్రీ శ్రీరాజావారి కంకితమొనర్పబడి గ్రంథ రూపమున నుండువానిలో నియ్యది రెండవయది. మొదటి పొత్తము 'విజయ దశమి' యను శీర్షక గలిగి శ్రీ ప్రభువువారిచే ననువర్షము నాచరింపబడుచు లోక విఖ్యాతిం గాంచిన శ్రీ దేవి శరన్నవరాత్రి విజయ దశమీ మహోత్సవ సమయ సంభావిత వైభవాది వర్ణనము తోడను, దత్సమయ సమాచరిత సముచిత పద్య ప్రస్తుల చేతను వెలరారియు, సార్వజనీనాదరము బడయజాలనందున నీ గ్రంథమును శ్రీవారిచే ననుజ్ఞాతుండనై యక్షగానవిధమై గేయ పద్య గద్యాత్మకమగు ప్రబంధముగా వ్రాయబూనితిని. కాని అవ్యవధిగా గ్రంథారంభ మొనరించుట యొకటియు, నీహరికథారూప గ్రంథ రచన కదియే ప్రథమమగుటయు, ననుదినము సాయం ప్రాతఃకాలములయందు ప్రభుదర్శన భాషణాదులతోడను, మధ్యాహ్నము సంగీత కాలక్షేపాదులతోడను గడచుచుండుటచేతను, పగలతి ప్రయాసమువీదట నొక్క గంటకాలముమాత్రమే సమయము లభించుచుండెడిది. ఈ స్వల్పావకాశముతోడనే సుమారు పది పండ్రెండు రోజులలో నీకృతిని పూరించితిని. పిమ్మట శ్రీ శ్రీరాజా బహద్దరువారి యొక్కయు, శ్రీ శ్రీ సతీమతల్లియగు రాజ్ఞిగారి యొక్కయు సఖలాపముచే నీ కథ యంతయు గంతపాఠమొనర్చి నేనే శ్రీవారి సముఖమున చెప్పవలసి యుండెను. కావున నిందలి గుణదోషముల సవిమర్శముగ పరిశీలించుటకైన వలనుపడదయ్యెను. కావున నిందు దోసంగులు బహుళముగ నుండవచ్చును సర్వజ్ఞశేఖరులగు శ్రీరసికులు సదసత్కళానాధకాకోలముల కుచితస్థానము నొసంగుదురని నమ్ముచున్నాను.

ఇందలి కథాభాగము.

తులసీ మాహాత్మ్యమును నొక చిన్నపాట [illegible] చెను కాని దానియందలి విషయ మంతగా లేదు. రెండవది స్త్రీల పాటలయందలి తులాభారము ఇది యొకవిధముగా నున్నది. మూడవది కీ॥ శే॥ శ్రీముత ముత్తరాజు సుబ్బారావుగారి శ్రీకృష్ణ తులాభారము, నాటకము నా యీనాటకకథ చాల విషయములయందు పై పంతులువారి నాటకము ననుసరించియే యుండును. ప్రస్తుతమున నింతకంటె వేరుగ నీకథను గురించి విపులముగా వ్రాసియున్న గ్రంథములు కాన్పింపవు. నేను విశేష ప్రయత్నము చేసియు నుండలేదు.

గుణాఢ్యులును, సత్కవితాప్రియులును శ్రీ [illegible] జాతీయ విద్యలయందు తమకుగల మహాభిమానమునకు ప్రత్యక్షముగా నాము సంస్థానమునందు సంగీత సాహిత్య కవిత్వ శిల్ప చిత్రాది నానా విద్యలయందు ప్రావీణ్యముగలవారల యథోచిత గౌరవములతో నుంచి పోషించుచున్నారు. తమ కన్నివిద్యలయందుగల యభిరుచి వలనచే చిత్రకారులచే నూతన చిత్రములు వ్రాయించుచు, కవులచే నూతన ప్రబంధములు రచియింపించుచు, శిల్పులచే నపూర్వ శిల్పకళాకౌశలముల జేయించుచు నిన్నిన్ని విద్యలయందును శ్రద్ధ వహించి మిక్కిలి ప్రోత్సాహము చేయించుచు తామెప్పుడును సంచరించుచు రాజ్య తంత్రములయందు [illegible] యుక్తిమై తమ యసాధారణ మేధావిశేషమున నెంతటి కార్యమునైన నవలీలగా కడు సమర్థతతో నిర్వహించుచు నప్రమత్తముగా నిత్యము స్నానము, పారాయణము, దేవపూజ మొదలగునవి క్రమము తప్పక నాచరించుచు అష్టావధాని భావనాశక్తి నతిక్రమించి శతావధాని ధారణాబలమును [illegible] మించుచున్న తమ ప్రాపంచికానుభవముచే చతుర్లక్ష్య విలాసమును, భూరమానుభవమును, రాజశ్రేణియు గలిగి తుంగతోని [illegible] నలువొందు నిరాజన్య చూడామణిని సూర్యుని ఛాయవలె నాథు ననువర్తించుచు, రోహిణి చంద్రునివలె పతి

యాజ్ఞవల్క్యముని ... పొందించుచుండు సతి, సావిత్రి మున్నగు పతివ్రతల వోలె శ్రేష్ఠ...నంద ... సౌశీల్యాదుల నలరారుచున్న సతీతిలకము. సంగీత సాహిత్య విద్యలయందు ఉత్యంతాభిమానము కలుగుటయేగాక విద్వాంసుల సమర్ధతను పరీక్షించుటయందును స్వయముగా సుమారు 100, 150 కృతులను సుస్వరముగ శాస్త్రీయముగ గానము చేయుటం గలిగి శృతి లయలను యథావిధిగా నడిపింపు సమర్థత గలిగిన విదుషీ మతల్లి. దేవ బ్రాహ్మణ భక్తిగలిగి దేవి పూజయు, భగవద్గీతా భాగవత రామాయణ పారాయణముల ననవరతము మొనర్చుచు, దీనుల నాదరిం చుచు శ్రద్ధాళుల బోషించుచు, భక్తిజ్ఞాన వైరాగ్యములు గల్గి, ఐశ్వర్య గర్వ మణుమాత్రమును నొందక వేదాంతవిచార మొనర్చుచు కులాల కట న్యాయంబున నంటియు నంటనిచందమున వర్తించుచు ప్రకాశించు సర్వ సమత్వాది సుగుణాఖని.

> “ఆజ్ఞాసిద్ధా మధురవచనా కేళికాలే వయస్యా
> పత్నీ త్రేత్రీ తనయజననే మాతా శ్రుతిర్యా శ్రవయుగ్ధే
> శిష్యా దేవద్విజగృహసమారాధనే బంధురా సా.”

అని భవభూతి వ్రాసిన శ్రీ సీతాదేవి పవిత్ర చరిత్రమున కాదర్శ ప్రాయురాలై యొప్పు శ్రీ శ్రీ విజయరాఘవ రాణీ లలామను శ్రీ నాగ రాజేంద్రుపట్టంపుదేవిని శ్రీ శ్రియఃపతి లాయురారోగ్య మహైశ్వర్య అఖండ భూమండలాధిపత్య పుత్రపౌత్రాభివృద్ధులనొసంగి యెల్లకాలము రక్షించెదరుగాత.

ఇట్లు,

శ్రీమదుభయవేదాన్త ప్రవర్తకేత్యాది

శ్రీమాన్, విద్వాన్ బాలకవి,

పంచాంగము వేంకట రామానుజాచార్యులు,

గ్రంథకర్త.

శ్రీకృష్ణతులాభారము.

—:O:—

కృతిపతి.

సీ. ఏరాజుపదయుగం ♦ బౌవ్రుమసామంతరా
  జ్ఞికరమౌళిమాలల ♦ నీడఁజూచు
నేభూపు శ్రేద్ధోయి ♦ యేప్రొద్దు నాశ్రిత
  జనుల లేములకు లే ♦ ములనొసఁగు
నేవిభుశ్లోక ♦ మే వేళఁ బెంపొంది
  విపులదిగ్భిత్తుల ♦ వెల్లనెచు
నేయును నౌజ్జ్వల్య ♦ మేనాఁడు బొమ్మడే
  వరకులాబ్జము రమా ♦ స్పదము జేయు
 గీ. శ్రీ నృసింహ మహీపాల ♦ క్షీర జలధి
  రాజ భవజిత సుర ♦ రాజు నట్టి
  నాగరాజ లలామంబు ♦ నాదు కావ్య
  కన్యకామణికి న్మనః ♦ కాంతుఁడయ్యె.

—♦ శ్రీ శ్రీరాజ్ఞయొద్ద కావ్యకన్య నొప్పగించుట. ♦—

సీ. సాపత్న్యగతిఁబల్కు ♦ సంకోచ మందక
  మృదులవాగ్రీతుల ♦ మెలగుమమ్మ
పతిప్రేముఁడనె విప్ర ♦ వీఁగక నవ్వుత్త
  గడము మహారాజ్ఞిఁ ♦ గాంచుమమ్మ
ద్వేషభావము లేక ♦ దేవేరినతిరస
  స్ఫితమంజరులఁ ♦ గై సేయుమమ్మ
వాదభేదము వీడి ♦ భక్తిప్రధానవై
  పట్టమహిషి ప్రేమఁ ♦ బడయుమమ్మ

శ్రీ ♦ విజయరాఘ
కాదర ♦ పాత్రమవయి
చంద్రతారార్క ♦ మయినకీర్తిఁ
దనరి వర్ధిలుమో కవి ♦ తా కుమారి.

శ్రీవారి శ్యాలకులగు చందు కోదండరామనాయుడుగారి
కొసంగిన యాశీర్వాదము.

ఉ. అందముగాఁగ కల్పతరు ♦ వట్టి భవజ్జననంబుచేత నా
చందు మహాన్వయంబు కల ♦ శాఖ యవంగ వెలింగె రాజ సం
క్రందన నందనస్థితియుఁ ♦ గల్గెను క్షేమికొఁ అంత మీవు నై
నందగ నాశిషంబుల నొ ♦ సంగెద సర్వశుభంబులొందఁగన్.

—♦ శ్రీవారి మేనగోడలగు పాపాయమ్మగారికిచ్చిన దీవన. ♦—

సీ. శ్రీచందు సత్కుల ♦ క్షీరాబ్ధిలో లక్ష్మి
కైవడిఁ బుట్టి యే ♦ కన్య యలరు
రమణతోఁ గోదండ ♦ రామనాయని కూర్మి
తనయయై యేచిట్టి ♦ తల్లి వెలయు
క్షేమమాంబాకృత ♦ చిరతర వ్రతఫల
సారమై యేబాల ♦ సౌరుఁగాంచు
రహి నాగరాజేంద్ర ♦ రాఘవాంబల ముద్దుఁ
గోడలై యేబోట్టె ♦ కొమరు మిగులు

గీ. అట్టి సర్వమంగళ గుణ ♦ కావలంబ
వదనజిత శశిబింబ శ్రీ ♦ పాపయాంబ
యాయురారోగ్య సౌఖ్య వి ♦ ద్యా ధనవతి
యగుచు సర్వ శుభంబుల ♦ నందుఁగాత.

—♦ శ్రీ వేంకటరామ ప్రసాదరా...

శా. అన్నా ! యిందిరతోఁడఁబుట్టినతుషా ♦ రాం...

నిన్నుంజూడఁగఁ బౌవరూంబ పెరిమల్ ♦ నిండారు తమ్ముండ...

చెన్నొప్పం జిరజీవివై విభవ ల ♦ క్ష్మిం దప్లికిం దండ్రికిం

బున్నెంపుం దొలిపంటవై చదువులం ♦ దుం దంటవై యొప్పుమీ.

శ్రీ వేణుగోపాల సహాయం.



శ్రీ కృష్ణ తులాభారము.

శా. భక్తిప్రేమ కళాస్వరూపములతో ♦ [illegible]
రక్తింగొల్వగాం బనావ నా ♦ [illegible]
వ్యక్తిబ్రహ్మము కృష్ణు [illegible] ♦ [illegible]
సక్తిప్రేమల రాధావాంబుజ [illegible] రా ♦ [illegible]

కల్యాణి రాగం — రూపక తాళం.

ప॥ కరుణింపవదను [illegible] | [illegible]
అ॥ ప॥ సరసిజోదయ [illegible] | జనని బంగారు [illegible] ॥ క॥
మిత్ర॥ సరసిజపాణి కలవాణి | [illegible]
వరదాయిని భక్తపాల [illegible] ॥ క॥

సీ. కర్మసాక్షియు నెఱుంగని ♦ రహస్యము నా
నెఱింగి తెల్పెడు సుత ♦ [illegible]
మోహిదులు చివురింప ♦ మొగిరాల్ల కఱుగంగ
పాడెడు గానవి ♦ ద్యాంసులార
వంచకత్వము లేక ♦ భక్తి దయాసక్త
కలిగియుండెడు హరి ♦ కథకులార

కృషియు వాణిజ్య లౌ ♦ కిక శిల్పరాజని
యోగయోగము గల్గు ♦ యోగ్యులార
గీ. సదసద్వనగత మానులార ♦ సాధులార
భక్తులార హరికథాను ♦ రక్తులార
తత్వవిదులార మహిళామ ♦ తల్లులార
హరికథా వ్యాసముం గోర్కి ♦ హాయిఁ గనుఁడు.

బేహాగ్—త్రిశ్రం.

ప॥ భజరే హరిభజనము | భవతారణ కారణము॥ భజరే॥
అ॥ ప॥ సలలిత శ్రీహరిపాదకమల | దర్శన సిద్ధాంజనము॥ భజరే॥
చ॥ పురాకృత దురాపపాప | నిరాకరణ నగాయుధము
పురారిముఖ సనకాదిబుధ | పరోన్నతి సుసాధనము॥
మిత్ర॥ పరాపరంబుల నెఱుంగక | సరోజాక్షుల వల దగులు
నరాధములకెల్ల శాశ్వ | తకారవం బేహాగతి నిజముగ॥ భజరే॥

సీ. ఎంతోమహాత్ములుఁ గాని ♦ పించు నీరముత్తి
సంసారమంబులి ♦ సౌఖ్య సరణి
పుత్త్రిక రజతంబుఁ ♦ జూపెడునట్టిది
ముగ్గాలు మాసెన ♦ జూపు పేరు
కుప్పుంపుచ్ఛంబుఁ ♦ గొంచి నోఱునీఁడేడు
లాగు సూమితాంత ♦ లంబనంబు
కాండలతోయుండు ♦ గోముగారు పుష్పంబు
వంటిది యీమేని ♦ వయసు వలపు
గీ. యీవిషయములు నెల్లను ♦ నెఱిఁగి యిట్టి
కాన సితాగ్ర విషయాప్తిఁ ♦ గట్టిపెట్టి
హరిని హృత్పంజరంబున ♦ నంటఁగట్టి
భవమహాంబుధిఁ దాటఁగా ♦ పాటుపడుఁడు.

సింహేంద్రమధ్యమము—చతురశ్రం.

ప॥ పరసుఖములుగలవా | నరులకిహావర
కాతరతనించి హరి | భజించకున్న నిహ॥ పర॥

మిశ్ర॥ ధరణిపతిమిషఁ గోరి చెవిఁజేరి | శాంతిగుణముల నెన్నొకన్ని కోసారి
సిసింపఁగబడి బుదరుపగఁదూరి | తెఱిగెను పెనుచెన్నామూరి
కిహా॥ పర॥

చ॥ "ధర్మంచర సత్యంవద" యనుచు ని|గమములఁ జెప్పి తాము మరచు
విప్రులకు కర్తలై నెఱమిడి కలుషకార్యములఁ | గావించు మెట్టు
వేదాంతులకును॥

మిశ్ర॥ నిర్మలభక్తి సనాతనమ్ములై | నిరవేదము వేయు హరిదాసులకు |
ధార్మికులై సుజనలోకదాస్యముఁ | దలఁచి నిం హరిచరణధ్య
మునకైన॥ పర॥

ఉ. కొందరు ప్రేమయే సుఖముఁగూర్చు ♦ నిహానన బాధనాదు వా
కొందరు ప్రేమతత్త్వమొక ♦ కొంత విశేషమున్ గనుగొన్న మా
నందముఁ గూర్చుచోఁ దిరిభువ ♦ నంబుల నెక్కడఁగన్న భక్తికే
చందముననమదప్రియ ♦ సంధిలుఁబ్రేముడు నెట్లు శోభిలున్.

సీ. సకలేశు మెప్పింపఁ ♦ జాలిన యది భక్తి
యులుకుల మెప్పింపఁ ♦ గలది ప్రేమ
చెలఁగి మాయాతీతుఁ ♦ జేయఁగలది భక్తి
ఘనమాయఁ దోఁపించుఁజా ♦ లునది ప్రేమ
జన్మరాహిత్యంబు ♦ సమకూర్చునది భక్తి
పునర్జన్మమంబొసం ♦ గునది ప్రేమ
పరమాత్మునిజపదం ♦ బమరఁజేయునది భక్తి
పరులప్రేముల కాన ♦ పనిని ప్రేమ

గీ. మందుచేఁ బ్రేమముకంటె ♦ నన్నిగతుల
భక్తి సర్వోత్తమంబని ♦ పరమపురుషుఁ
డైన శ్రీకృష్ణభగవానుఁ ♦ డానతిచ్చె
సభ్యులార చెప్పెద విను ♦ డాదరమున.

కథా ప్రారంభము.

———:o:———

ప్రార్థన.

శ్రీరమణీమనోహరుఁడు ధ్యానించి దొరకని పాటుబాటు
నాటకములను రచ్చపట్టు యాచకజనసమూహములకు బంగారుగట్టు.

మంజరి.

నారాయణా పాదకమల సేవా పారీణులకాకరము
తారామార్గలతాసుఘనసౌధోత్కరము ద్వారకాపురము.

౧. ఆపురవరమున ♦ నఖిల లోకములకు
నాయకుండైన నా ♦ రాయణుండు
శ్రీకృష్ణరూపుఁడై ♦ చెలఁగి యయాతిశా
పమ్మునఁ బాముకు ♦ పట్టమ్ముఁ దాల్ప
నుచితమ్ముగాదంచు ♦ నుగ్రసేనునిఁ దన
తాతను భూమికి ♦ నేతఁ జేసి
శ్రీమహాలక్ష్మ్యంశ ♦ చే జనించిన రుక్మి
ణీదేవి పట్టపు ♦ దేవిగాఁగ

గీ. సత్యభామ కాళింది ల ♦ క్షణయు భద్ర
నాగ్నజితియును మిత్రవిం ♦ దయును జాంబ
వతియు నా నష్టభార్యల ♦ పాణిఁబట్టి
భోగభాగ్యంబులం దుల ♦ దూఁగుచుండె.

కం. వారలలో రుక్మిణియును
నారదవరసన్నుత భర్త్రు ♦ సంతత సేవా
పారీణ గుణాభరణియు
దారతనుచిన భక్తి ♦ తత్పరయగుచున్.

మంజరి.

తనవిభుం[illegible]కవిభుండని మనమున నెఱింగి సేవించుచుఁ
వినయంబున సవతులఁదోబుట్టుల విధమున గని ప్రేమించుచుఁ
పరిహాసంబునకైన నసృతమును పల్కదనుల్కదు సిరికిఁ
పరివారులకంటె భక్తకావున సంతసమిడు మురహరికిఁ.

గీ. చక్కఁదనముల ప్రోవు వం ♦ చనకు తావు
గర్వసర్వస్వమునకహం ♦ కారమునకు
నగ్గమగుతావు వగలక ♦ నంగుమావు
కౌతుకనురాగసీమ యా ♦ సత్యభామ.

మంజరి.

సవతులయిండ్లకు నాథుఁడొకసారి చనుటకైన సరిపడదు
తవిలి రేఁబవలు తనయొద్దనె భర్తయున్న సంతసపడదు
రసికుఁడు చక్కనివాఁడు ధనాదుల నసదృశుఁడని ప్రేమించెఁ
వసుదేవాత్మజు జగన్మోహనత్వమునఁ బుట్టునని కాంచెఁ
ప్రేమయె సర్వాతిశక్తియని యుం గామనీయమని మెంచుఁ
కామజనకు వశుఁజేసికొంటినని గర్వముతోడ జరించుఁ.

గీ. ఎట్టి కోపనయయ్యు నా ♦ త్మేశుమీఁది
ప్రేమనిర్భర కావున ♦ ప్రియము గలుగ
నాదరించుచుఁ బ్రేమించు ♦ నబ్జనాభుఁ
డిట్లు సంతోషముగ కాల ♦ మేగుచుండ.

వ॥ ఒక్కనాడు,

మంజరి.

వనవిహారమును జేయుచు సత్యా వనరుహాక్షి కృష్ణునితో
ననియెనిట్లు వనచిత్రములను గనుంగొని ప్రేమించినమదితో.

హిందోల్ - ధ్రువద్.

ప॥ ఏవగిది మనోహరంబగు । వసంతమునుఁ గనహ॥ యే॥
అ॥ ప॥ యీపువ్వులు లేచిగురు లీఫలములు లీలతలుఁజూడ॥ నే॥
చ॥ కరికరిణిఁ జేరి । కరముఁగరముఁ గనచి వినోదించెడు
సరసిహంసిహంసకు బిసకాండములను దినిపెనుసఁగుక్
ధరఁగల సకలచైతన్యములు జేమ పిక్కఁగొరుక్
తరుణులు మగలుఁ బూఁపొదఁలను రహిం గ్రోలికలనూగ॥ నే॥

గీ. అనుచు జగమును ప్రేమ మ ♦ యంబుగాఁగఁ
జూచు సత్రాజితీదేవి ♦ చూడ్కి యందు
భక్తియను శబ్దమేని గ ♦ న్పట్టకుంటఁ
గాంచి హరి దానిబోధింప ♦ నెంచె నపుడు.

గీ. తనసఖుండు వసంతుఁ ♦ డ నెడు విప్రు
డొడ వెక్కుట యూకలి ♦ తేఁచుటయును
విన్నవింపఁగ సత్యతో ♦ వెన్నుడిట్లు
వలికె భవితవ్యమునకింత ♦ పటిమనోసఁగ.

కం. దిననాథుడుఁ నడుమింటికిఁ
జనుదెంచెక్ క్షుధయు మన వ ♦ సంతకుఁ దచ్చెక్
గనమజ్జనాదులొనరుపఁ
జనుదమె యీయంతిపురికి ♦ సత్యా! యింకక్.

మంజరి.

అనిశౌరి ... చుండఁగనేను క్మిణియు సపత్నులతోడఁ
జనుదెంచి మనోహరునకు మ్రొక్కెను సంతసంబుతోలుకాడ
మ్రొక్కిన పట్టపుదేవినిహరి సమ్మోదముతో దీవించి
గ్రక్కునవచ్చిన పనియడిగెను వాక్యములను మధురిమనించి
హృదయేశుని ఘన్ననఁగని క్రోయినియంజలిగా జేర్చి
మదిఁగల భక్తిశ్రద్ధలేరుపడ మదవతియనె హరిఁగూర్చి.

మ. యదువంశాబ్ధి కురంగలాంఛన! హరీ! ♦ యాలింపుమీనాడు జ
న్మదినంబౌట సపత్నులన్ గురువులన్ ♦ త్వన్మాదేవులంబిల్చి చే
సెదనే విందుల, నిందునందుననుర ♦ క్షింపంగ దిక్కయిన తా
ముదయాద్రుష్టిని సత్యతోడ నటకున్ ♦ మున్ముంద వేంచేయుఁడీ.

గీ. అనుచు రుక్మిణి ప్రార్థన ♦ మాచరింప
సత్యమోము గనుంగొని ♦ శౌరి యనియెఁ
బ్రేయసీ! రుక్మిణీదేవి ♦ పిల్వ వచ్చె
విందునకు వింటివే? నీయ ♦ భీష్టమేమి?.

గీ. ఇట్లు నాథుండు నీయిష్ట ♦ మేమ నడుగ
బొమలు ముడివెట్టి దర్పణం ♦ బులను బోలు
లేతచెక్కిళ్ల నరుణిమఁ ♦ బూతవెట్టి
చలముఁజేపట్టి యాగతి ♦ సత్య పలికె.

గుల్తాను—త్రిశ్రం.

ప॥ పట్టమహిషియగు రుక్మిణి । పుట్టినదినమైన నాకు
పట్టుగ నత్తవారియిల్లు । మెట్టిన దినము మి॥ పట్ట॥

అ॥ ప॥ యెట్టులఁజూోమెదు నీవి | ప్పట్టున విందో... నే
గట్టిప్రియత్నమును జేసి | కాచియుండు...
చ॥ పట్టమహిషికానీ యిం | కెట్టి మహిషికానీ ...ల
పెట్టక మాప్రియత్నమును | కటువుగ నేబలుకుచునని
మదినెంతో పొగులుతాను॥ పట్ట॥

మంజరి.

అనిపల్కి నవిని శ్రీహరి చిఱునవ్వానన సీమనుదోప
చనువునరుక్మిణి కెట్లనెమరియును సత్యకు కోపమ్ముజేపన్
చెలియలిమాటల వింటివికద నే జేయవలసినది యేమి
కలికికి నిష్టముతేదుకావునను గలిగెనాకు రారాము
ఆపనిత యిష్టపడినను నా కేయభ్యాంతరము ను లేదు
కావున సత్యను వేడకున్న నీకార్యము నాగంబోదు.

గీ. అనుచు శ్రీహరి వచియింప ♦ నతని భార్య
లయిన లక్షణ మిత్రివిం ♦ దాది కాంత
లంతరంగంబులందు దు ♦ రంత రోష
ములుగదురనిట్లనిరి యాదు ♦ ముఖ్యు కోడ.

మ॥ చనునే యీగతిఁ జిన్నబుచ్చ హృదయే ♦ శా! రుక్మిణీదేవి విం
దునకై పిల్వఁగ సత్యపొమ్మనిన వ ♦ త్తుగా సత్య(బ్రార్థింపుఁడీ
యనుచుం బల్కెద వామెకున్న చనువా ♦ హా మాకులేదే ? మరే
మునుపెండ్లాడమె సత్యయట్లునినుః నం ♦ భోజాక్షయూహింపుమా.

చ. మురువుగ సత్యయాజ్ఞలనె ♦ మూర్ధమునందునఁ దాల్చువాఁడవే
నిరవుగ సత్యకౌఁగిటనె ♦ యెప్పుడునుండ దలంచువాఁడవే
నరయఁగ మమ్ములంబరిణ ♦ యంబగుటేల ? పదారువేల సుం
దరుల వరింపనేల యదు ♦ నందన యించుక విప్పిచెప్పుమా.

మంజరి.

అనివనమాలినీ దూరుసవతులను కనుసన్నలవారించి
మననాథుని దూషించుట పాపంబని హితముగబోధించి
తనమదినలమిన సైన్యముతో సాత్రాజితి చెంతకుఁ జేరి
వినయంబున రుక్మిణి యిట్లనె సవ్వోలమక సఖ్యముఁగోరి.

కైలాగ్ — కాంభోజి — ఆది.

ప॥ ఇంతపాటి కార్యమునకు నీవిటు | పంతగింపఁదగునా చెల్లెల
కాంతుఁడొకనాఁడు నాగృహంబున | నింతవిందు నారగింపఁ
గూడదె॥ ఇం॥

సత్య—ఎంత వగలమారిమాటలాడితి | వింతిరో నేడుపుతో రుక్మిణీ
కాంతకొకతె కొకనాడనిఘనకు|వంతుఁజేయనేగుడించితివే॥

రుక్మి—ఓచెలియా నాప్రాణసఖియటులుం | వొక్కసారి నాసదనమునకును
చూచిపోన వచ్చుటకైనను నే | నోచుకోనైతినా? ప్రార్థము॥

మిత్ర॥ వచియింపుము నాథునితో నీవొకపరిమాత్రము నాయింటికిఁ
బంపుము | రుచిరాలక కలితాననవిజిత సచంద్రసో కాంభోజ నృపత
నూజా॥ యిం॥

సత్య—నంగనాచి మాటలఁ జాలింపుమా
సంగతి నీనాథునినే యడుగుమా
కొంగున ముడివైచుకొంటినే, యో
కోమలి! విభుఁడేటకుఁ బోవఁడగ

మిత్ర॥ అంగన హరిపట్టపుదేవి వంత | రంగభక్తురాలవునను బ్రతిమా |
లంగనేల? నాకేమదియూ నిదియుంగాగని పలుకంభోజపుత్రి॥ ఇం॥

కం. యటికిఁ బలిఁ జెప్పుచునిటు
లతివంతమున తోఁచఁ దగవు ♦ [illegible]
జతిగాంచి వేడుకొనగా
మతినెంచెన్ శ్రీకృష్ణసుత డు ♦ మాగుణఖని నై.

ఉ. నీరజనేత్ర యెన్నటికి ♦ నిన్మఱి వేడను నిన్ను నిప్పుడీ
సారికి బ్రాణనాథుని నొ ♦ సంగిన నీవు సరే యొటన్న గం
నారియు నేగుడెంచును భ ♦ వాంతముదాఁకఁ గృతజ్ఞ మనీ
కోరినయట్లు వర్తిలెదఁ ♦ గోమలి నా మొఱ నాలకింపుమా.

మంజరి.

తనువిటు వైదర్భీమణి వినయంబునఁ బ్రార్థించినఁ గొలఁది
మనమునఁ జింతము పుట్టింపఁగ నిమ్మాత్రికిఁ బల్కెనావెలఁది.

మ. వనితా! యెంతటి బేలవే సహస్రం ♦ బ్రార్థించి కాంక్షించినన్
ధనమిప్పింతును వస్తువాహనములన్ ♦ ధాన్యంబు లిప్పింతు నా
థునిచే వారలు మంచివారయిన నెం ♦ దుం జెల్లి! ప్రాణేశ్వర
ప్రణయంబిచ్చెదరే సపత్నులకుఁ దాఁ ♦ బ్రార్థించినన్ రుక్మిణీ.

గీ. అనుచు నెకసక్కెమాడు స ♦ త్యావధూటి
యంతరంగము నెఱిఁగియు ♦ నవ్వుచు శౌరి
యిట్టులాభామకోరిక వ ♦ దించె సత్య
కమృతలహరీ పరిప్లావి ♦ తాక్షరముల.

ఉ. ఎన్నఁడు నేరి వేడికొన ♦ దెద్దియుఁ బట్టపుఁ దేవి పూజ్యయీ
యన్నుల యందు నీకు విన ♦ యంబున జన్మదినోత్సవంబునన్
నిన్నును నన్నువిందుల నొ ♦ నర్పఁగ వేఁడెడు నట్టి యీ మొఱన్
చిన్నతనంబుగాఁ దగవు ♦ నే నెదవియ్యది న్యాయమే ప్రియా.

ఆ. [illegible] చిరగాత్రి! నీవు ♦ రుక్మిణి [illegible]కాంత
[illegible]పండేని చూచి ♦ యెఱుఁగవు[illegible]
చూంతుగాని [illegible] ♦ [illegible]
దానికున్న [illegible] ♦ [illegible]

మంజరి.

ఇటులాడెడు ముకున్నను జూచుక నీక్షించిః యలుకవొడగు
కుటిలాలక [illegible] మాన్యస్య కోవిద పటువాక్యము.

రామప్రియ - ఆదితాళం.

ప॥ చాలునీ సరసవచన రచననా । సరసరాజు మోసగాడా॥ చాలు॥
అ॥ ప॥ ఈరాదు నీ మాటపలుకుల నాహైపి । గెలిచేయుకు వేరము॥ చా॥
చ॥ నీపేరుయసినగు నన్నెన్నో మాట । లిప్పేలికి యనుచుండగా వినుచు
నీప్రకార మూరకొంటినవి గా । మచ్చికు యన్యానే నాకంటెనిప్రకు॥

మంజరి.

అనివగ చెను భామనూరాక్చి హరి యనిరెమె వనంకకుతోడ
వనుపగచీద్దబి నెవ తెయింటికకుగునునో చెలికాడ
ఈగతిఁబలికిన శౌరిపల్కులకు నేమియుఁ జెప్పఁగలేక
మూఁగవిధంబున నాడెభామి సురముఖ్యుండు మాటరాక
భక్తిని రుక్మిణి దేవియింటికని పల్కసత్యాకోపించున్
రక్తిని సత్యయింటికను భీష్మకరాజ తనయ వెతఁ గాంచున్
యిరువురియింట్లకు నేగి విందుఁగొన నిమ్మగునని వచియించెన్
నెరతీర్పుటకి భోజనప్రియుఁడయని నిరసించి హరిహసించెన్.

గీ. అట్లుగ గ్రీవ్యతా మూర్థ ♦ మైన
గలుగ శ్రీకృష్ణదేవు సం ♦ కల్ప
గంజపౌత్రి విపంచికా ♦ మంజులార
వంబు పీ తెంచి కర్ణ ప ♦ ర్వంబు సే.

పలాస్ – చతురశ్రం.

ప॥ హరిపురుషోత్తమ రాధారామా । వ్రజయువతీకామా॥ నిరుపమా॥
వర యమునాంశ సుధారామా । మురనరకాది పరి విరామా ।
వ్రజయువతీకామా॥ నిరుపమా॥

గా య ని.

అరుదెంచిన నారదముని వరునకుమ బ్రహ్మ దేవీయుతుండై
స్థిరమతి మొక్కి సుఖోపవిష్టుగాఁ జేసియిట్లనిరా నతుండై

కం. పుట్టిన దినమని రుక్మిణి
మెట్టినదినమనుచు సత్య ♦ మిగులంగ
గట్టిగ బిలుతురు విందున
కిట్టిమెడ నెచోటికేగ ♦ హరిమోముమడా.

గీ. కలహాపుం జీకటికిముందు ♦ కలుగంగిన
సంజకెంజాయ యనఁగ నా ♦ సత్యభామ
మొగమునం గోపంపుంగెంపు ♦ మొనసెశౌరి
నారదమునీందు్రిఁ దగవున ♦ న్యాయమడుగ.

కన్నడ–ఝంపాతాళం.

ప॥ ఆలుమగలో తగవు । లన్యులాతీర్చువా । రహా యెంతవగకాడవు.
అ॥ ప॥ చాలుచాల్లగడాల । చీలినీలగవునకు ।
చక్కటులు దిద్దఁగా ♦ పిలువనక్కర లేదు॥ ఆ॥

ఇంతక [illegible] ననీవు ♦ మనసమ్మున నాడు
అంటివు [illegible] నమ్మ ♦ ననకల్ల గాదే వె
అంతలో నా సవతి ♦ సుంత నగఁ జూడగనె
అంతరంగము మెత్త ♦ నాయెనా ప్రాణేశ.

మిత్రి॥ రంతు చేలనాపై | సంతప్రియుఁడయుండినఁ
గాంతరమ్మున నాయింటికి | లేకున్న ప్రాప్తముల చేతువు కన్నడ॥ఆ॥

గా య ని .

అని ప్రణయకోపరస మిశ్రితంబులగు తీక్ష్ణవాక్యబాణముల
ఘనతరాశ్రియా శాస్త్రింపఁబలనఁగాఁ దగుపఁ కృష్ణగ్రాణముల.

మ ం జ రి .

హరిని సవతులను నొప్పించి సత్య యరికిగా హరి జలపట్టి
జరిగిన విషయములఁ దెల్పఁగాఁ డన సంనచటఁ గాపున్నట్టి.

గీ. అట్టి నాకాంక్షిత దేవి ♦ ముఖులోకంత
రంగమునఁ బొంగి నేనదుకా ♦ ర్యమ్ము ఫలింపఁ
గోరి ప్రార్థించి మునినా ♦ శరీరణు
దారికిల్లనె భక్తిని ♦ త్యాగరహితహరి.

గీ. ధర్మముప్రజాపఁబోషింప ♦ దగఁశిక్షింపఁ
గర్తవు సమస్తకారణ ♦ కారణుఁడవు
భక్తసులభుఁడ వాశ్రిత ♦ పారిజాత
నేనెవఁడనునీకు ధర్మము ♦ నిర్ణయింప.

మ ం జ రి .

అని నారదముని యాడినమాటల నభిప్రాయము గ్రహించి
మనమారగఁ వనమాలి విదర్భాననని నాథు తనయుఁగాంచి

నైదర్భీనమువ్వరు నీయింటికి వచ్చెదరనంచుమం ...
శ్రీదయను నిటుస్తుతించెను రుక్మిణి చిత్తమున ... యుత.

బెహారి - త్రిశ్ర.

ప॥ నాదుజన్మ సఫలమాయెను । నానోములు ఫలించెను
అ॥ ప॥ నాధనీకృపావలోకి । నయునధన్య నైతిగా ॥ నాదు॥
చ॥ నీరిజాక్షు నీప్రభక్తి । నివహావనాడ వనౌ...
కోరికలర వింటెని కను । బార నీవు కనుగొ...
మిత్ర॥ శ్రీరమారా వరివాచ స్మ । ...తిలయా కారకుడ...
కారణజన్ముడ వఘవుడ । వు వరరక్షి...ల బిహారి॥ నాదు॥

మంజరి.

పిమ్మటనందటి రుక్మిణి తనమగ్నమానప్పుడు గొని...
సమ్మతి విందులఁ జేయుచుండె నిట సత్యభామ గర్వ...
జరిగిన వృత్తాంతమంతయును దనస్వామిసికి నివేదించి
బరమాభిమాన ధనమైన సత్యభామ యుదిరి వెతఁ బవ
వెచ్చని నిట్టూర్పులచేలిన ధరబింబమువానంబొం
హెచ్చుగ సీనును రోనముఁ జెందుచుఁ గని...వగమీర.

సావేరి-రూపకతాళి.

ప॥ ఎంతమోసగించిపోయెనే । మాగోప ...॥ ఎం॥
అ॥ ప॥ కాంతరో నాపైనప్రేమ । మెంతో యున్నటులనటించి॥ యెం॥
చ॥ వగలమారి నాసవతికి । మొగమోటమిం జెందెననుచుఁ
దగవులాడి నేనిటురా । మిగిలిపోయె గడకార్యము
మిత్ర॥ తగునేయిటు నన్నుసాటి । మాగువలలో పరాభవిం
పగ నింతటికంటెను మే । లగుఁగాదె సాహసమైన॥ నెంత॥

సీ. మోహనాంగి యింతి ♦ మోహనాంగని కల

నైనను వలచెగా ♦ నైతినమ్మ

లలిత పేర్మిమాలాప ♦ ములనన్ను గోరని

యిప్పుడిట్లు సేయు నా ♦ చెలువగనమ్మ

తోడి చేసికొన్నాను ♦ దుర్విషమంగనిల్లు

చెలియరో పతివిం ♦ చెనుగదమ్మ

ధన్యాసి యనినాడు ♦ తన్నిడి సంతోషించి

యన్నపల్కిటు స్వస్స ♦ మాన్యమనమ్మ

గీ. కామవర్ధని నీకింటెం ♦ గామనీయ

చూచినాక నన్నెపయే ♦ సతిపాటించు

భూపుడు హిమ్మనిగె బూటక ♦ ములనుపల్కి

కానడాయె నాపేర్మినని ♦ కరిగెనమ్మ.

మంజరి.

అనిపగలం బొగులు సత్యభామం గనుంగొని పలికెను సఖులిట్టుల

ననబోణి లిగులుత్తిని వెనుకక నవసె విపులనిపుటల

బహుకాంతావల్లభునిం గోగకొను పడంతికి సాక్ష్యముకలదె

తహతహ నొందగనేల నిచ్చుసంతసమైనం దాలిమివలదె

మణిమంత్రౌషధ శస్త్రులచేతను మగనిమగువకు విధేయున్

బ్రియముగుంగా జేయంగలిగిన వారల నరయంగవలయున్

అట్టివిధుల శ్రీకృష్ణు సత్యభామైకరతునిం గావింప

గట్టిగనుపాయంబగలవు నవత్నె కొంచెలు శిరముల వంప॥

గీ. ఇట్లు తనమ్మన్న చెలి వచి ♦ యుం[illegible]రము
నొందియప్పుడ్డి మహామహుం [illegible] పొంది[illegible]ని
గలిగియుండిన నాతిని ♦ కాం[illegible]నైనఁ
బడి యభీష్టార్థసిద్ధిని ♦ బడయుము[illegible]
కుతుకముం సత్యమనమునఁ [illegible] గోపు[illegible]ండు
రజతభూధర గోపరి ♦ రాజ[illegible]రాన
శారదజ్యోత్స్న యినపుష్ప ♦ వారిగ
పైని మృదు[illegible]న ఖంపా[illegible] ♦ పు[illegible]న
ధవసరోచిః ప్రపూర్ణ గాం ♦ త[illegible]బున్నై
భసిత మొప్పార నొక చేవ ♦ ప చిరయో[illegible]
కరమునంగుండికయు [illegible] ♦ క[illegible]వా[illegible]
బూని యహుపెంచె నాగప ♦ [illegible]నియుం జెరె.

మంజరి.

చెలిచేనామని కన్నసపత్నులఁ జేయించి ఖిన్నయగుచు
పలుకకున్న సత్యనుగనుఁగొను తాపసనపుఁ డిట్లనెనగుచు

శా. వైత్యారాతినిరంతర ప్రియసుపా ♦ త్ర్యపీప్రసం సంప[illegible]
న్నత్యా ! సత్య ! యిదేలనేడు కడు ఫి ♦ న్న[illegible]యి యున్నావునా
మత్యంబొప్పఁగ గారవించు న నినుం ♦ బ్రాణే[illegible]డైవ్యారతే
నత్యాచారముసీయెడం జలిపినా ♦ రా? యేర్పడంజెప్ప మా.

తే. గీ. అనిన మార్గ్గ్వము నెట్టి యి ♦ [illegible]యె [illegible]
యేమియు నెఱుంగనట్లు వ ♦ చించెయభ[illegible]
తెలియఁ దేనాథుఁ దగవున ♦ పర్వ[illegible]యి
జ్యేష్ఠయింటికి నాథునిఁ ♦ జేర్పుటనుసు॥

సీ. విన్నఁ డేనియు పేఁడ ♦ నెంచదు నా బాహు
వల్లికా కల్పిత ♦ బంధనంబు
నెట్టిచో నేనియు ♦ నేవగింపదు నాదు
భావపరిప్లుత ♦ భాషణంబు
నెపుడు వల్లనని చ్చ ♦ గింపదు నాతోడి
కేళీవనాంతర ♦ క్రీడనంబు
నేనాఁడుఁ గోపించి ♦ యెఱుఁగఁ డందంటు నే
జేయు పరిణయ కోప ♦ చేష్టితంబు
గీ. లట్టి నా ప్రాణనాథు స ♦ త్యావిధేయుఁ
డుదకు రుక్మిణి యింటి విం ♦ దునకుఁ బంపి
నాకు నపకారి నైతివి ♦ నారదయిక
నాకు సుఖమెట్లు కల్గు స ♦ న్న్యాసి నేఁడ.

మంజరి.

ప్రియునను రాగైక పాత్రమనుఁ గా వెలయుచుంటి నిన్నాళ్లు
నయవిహీననై నీకతమునఁ గన నైతి నేటికీ గోళ్లు
పతిచేసవతులు యెదుటఁ బరిభవింపఁ బడిన సత్రాజిత్తు కేళి
వెతలొందుచు జీవచ్ఛవంబు గాఁ బృథివి వింక మనఁజాల
అనితన హృదయము రోషశోకముల కగ్గమగా ధృతి దూలి
కనుఁగొలకుల ముత్తెములంత బాష్పకణములు జాలరా చూలి
యుమ్మలికము నొందిననపుడా యమ నూరడింపఁగాఁ గోరి
యిమ్మెయి మృదుమధుర వాక్యముల వచియించె వేల్పుజడదారి.

ఖమాచ్ — రూపకతాళం.

ఏలా చింతిల్లఁగ నో బాలా । సద్గుణజాలా॥ ఏలా॥
బేలా యేమిక నొదువయని । యీ లీలం జాలిం బడుచు॥ నేలా॥

కేవలమేనీభాగ్యము । శ్రీవల్లభుఁడగు కృష్ణుని
భావమెఱిఁగి ప్రేమించి । నీవశ మొనరించుకొంటి
మిత్రి॥ ఆవిధిశచిధిఃకరించి । దేవపారిజాతముఁగ
లీవనినాటించుకొంటి । విటు కలిగినసుఖమూచి॥ యేలా॥

సీ. అపకార మొనరింతు ♦ నంటివి సన్యాసి
నై తలబోమలును ♦ మూతినరసి
వైత్యారిపాద చిం ♦ తన తక్క వేఱొండు
పనిలేని నేను నీ ♦ పద్మనయను
ననురాగ సర్వస్వ ♦ మున కధినేత్రిని
గోపింపఁజేయఁగాఁ ♦ గోపుదెల్లు
స్మరియింపుమీ పారి ♦ జాతపుఁగథ నుప
కారమో లేకప ♦ కారమౌనొ
తే. గీ. విప్రియము మొనర్చువాఁడనే ♦ వెఱ్ఱి
అయిన నీవిల్లు సందియ ♦ మంద నేలఁ
గోరుమెదిన్నైన నీమదిఁ ♦ గోర్కె యున్న
రయమున నొనర్చెనీమ సం ♦ శయము ...

మంజరి.

అనినారదుఁడాఁడినమాటలు తన మనమున కించుక శాన్తి
బొనరించిన వంతసించి వెవ్వగఁ బొట్రదోఁచిన ల్కె నిఁతి
తాపసపుంగవ నీవన్నయట్లు తథ్యముఁగాఁ జేయుదువే?
యీపరితాపము ననుఁగాల్పకుండ నిల తటఁబోట్రోయుదువే?
అనిన మానిదేవుని వైనోట్టుకొని చేయుదునని చెప్పె
ఘనవిముక్త శీతాంశుమండలము కరణి సత్యముఖ మొప్పె.

గీ. నన్నె ప్రేమింపుచున్నాఁడు ♦ నళిననాభుఁ
డంచు నుప్పొంగుచుందు నా ♦ స్వాంతమందు
నేటికా ప్రేమయంతయు ♦ నేఁడెఱింగి
కాయ యయ్యెను నీవును ♦ గంటివెకద.

గీ. కాన నికమీఁద నామనః ♦ కాంతుఁ డెపుడు
నన్నె ప్రేమించు నట్లు నటు ♦ గాక యితర
కాంతఁ గన్నెత్తి చూడనుఁ ♦ గాంచకుండు
నట్లు చేసి రక్షింపు మ ♦ య్యా మునిచంద్ర.

మంజరి.

అనిపలికిన లేనగవు మొగంబునఁ దనుకొనఁగ నారదుఁడు
వనజాననకిట్లనియెఁ గలహాకల్పనాగుణవిశారదుఁడు
నీపత్యనురాగము నామదికిన్ సొంపొసఁగించెను [illegible]
రాఁపులేని కాఁపురముఁ జేయుదువు రమాకాంతునితో నిక్కి
నీయడిగినయర్థము దుస్సాధ్యంబై యలరారు ఘనమ్ము
చేయఁగలవా లేదో ముందుగ యోచింపఁవలయు నీవు సుమ్మీ.

సీ. ఏవ్రతంబొనరించి ♦ యిందిరా సుందరి
విష్ణుసేవ పురమున ♦ వెలయుచుండె
నేవ్రతంబొనరించి ♦ హిమశైల కన్యక
వరునినామేనయి ♦ వాసికెక్కె
నేవ్రతంబొనరించి ♦ యింద్రాణియనురాగ
వత్ప్రియువాల్లభ్య ♦ ఫలముఁగాంచె
నట్టివ్రతంబు పు ♦ ణ్యకమను పేరునఁ
బరగుదానిని నీవు ♦ భక్తిఁ జేసి

గీ. ప్రాణనాథుని ప్రణయ స ♦ర్వస్వమునకుఁ
దగునిధానంబవై లోఁడి ♦ తరుణిలతల
మానికంబవై పుత్ర సం ♦ పత్సమృద్ధి
నంబవై విలసిల్లెద ♦ వంబుజాక్షి.

మంజరి.

వ్రతమాహాత్మ్యముఁ గొనియాఁడిన నవ్వనిత నారదునిగాంచి
కుతుకంబున నిటుపల్కె-నెవ్వియో కోరికలమదిని నెంచి
వ్రతవిధానమెటిఁగింపఁగదే యాశ్రితవత్సల దయయుంచి
యతిశేఖర యెంతకష్టసాధ్యంబైనఁ జేసెదనుహించి.

కం. అని సంతసంబు ముప్పిరి
గొన మరిమరి వేడుచున్న ♦ కోమలిఁగని యో
వనితారత్నమ చెప్పెద
వినుమని యావ్రతముఁజేయు ♦ విధమిటుపల్కెన్.

సీ. పంచాంగశుద్ధమై ♦ తనరగు వాసరమున
ముందిష్టదేవతం ♦ బూజసేసి
యున్నల వేదశాస్త్రార్థ ♦ పారఁగుఁడును
సత్య దయా శౌచ ♦ శాన్తియుతుఁడు
భూమిసురుండు దఁ ♦ పోరాశియునునగు
బ్రహ్మర్షిగాని దే ♦ వర్షిగాని
విధివిధానంబున ♦ వివిధ పూజలఁజేసి
దానమునకుఁ దగు ♦ దక్షిణ నిడి

గీ. క్షితిసురులను దాంబూల ద ♦ క్షిణలచేత
నవ్యరుచిరాన్న సంతర్ప ♦ణంబుచేతఁ

దనిపి యామీఁద బ్రాహ్మణేశుఁ ♦ దాపసునకు
దానమిచ్చిన వ్రతము స ♦ త్ఫలముఁగాంచు.

మంజరి.

ఈగతిఁబలికిన నారదమునివరు నీక్షించి భయముగదుర
బాగుగనాలోచించి యుక్తవాక్పద్ధతిననెనమ్మదిత.

వసంత రాగం—చతురశ్రం.

ఏ పగిది నీవ్రతమొనర్తుఁ | బ్రాహ్మణేశు నెటుదానమివ్వనేర్తు॥ నే॥
తాపసపురుషులాత యింతకంటెను | తోపదె వేరొక త్రోవ యెదియు॥ నే॥
ఇంతచిత్రతరమైన వ్రతమునే | నెన్నఁడేని కనివినియు నెఱుంగను |
కాంతుని దానముగాఁడినపిదపఁ|గాంతలకేగతిఁగలుగుసౌఖ్య॥ మే॥

మత్రి॥ ఒకపరి సవతుల | యిండ్లకేగెనని
వికలనై యిట్లు | వేగించుచుంటి
ప్రకటముగ మునికి | దానమొసంగిన
నిఁక నెటులమనఁగఁ గలను పుడమిపై
నకటకటా విడువగ జాలను మా
మకయువ్వనవన నవ వసంతు॥ నేపగిది॥

మ. అనిచింతిల్లెడు సత్యభామ మదికా ♦ హ్లాదంబు సంధిల్ల ని
ట్లనిపల్కెం గలహాశనుండకట స ♦ త్యానాథునిం దానమి
చ్చిన నేమయ్యెడు నాథుఁదూఁచుధనమే ♦ చేకూరు నేనాతనిం
గొనఁగావచ్చును దానియొద్దనిక సం ♦ కోచంబుఁ బోనాడుమీ.

గీ. ధనము లేకయుండిన ధనే ♦ తరములచేత
నైన నాథునిఁ దులఁదూఁచి ♦ యా పదార్థ

మును సతనికిచ్చి నాధుని: ♦ గొనఁగవచ్చు
నింతమాత్రకు చింతిల ♦ నేల చెప్పుము.

గీ. ఇట్టి దానము నకుఁ గృష్ణుఁ ♦ డియ్యకొనునొ
లేదొ యనుమాటఁ జెప్పఁగా ♦ రాదు కాని
దానమిచ్చిన పిదప నీ ♦ ధవుని గొనుట
వింత కాదన్న మాని క ♦ య్యింతిపలికె.

మం జ రి.

అనఘా ప్రాణేశ్వరుదానంబిడుటననేమో యనుకొంటి
వినఁగా నీవాగ్వైఖరిసులభం బనినేను తెలిసికొంటి
నాకాంతునెకాదు వేయికృష్ణుల నైనఁదూపఁగల ధనము
నాకడఁగలదిఁకఁ జేయనేల నెన్నఁగఁబడార్థ సాధనము
వ్రతమొనరింపఁగ ననుకూలంబగు వాసరమెద్దియొ చెపుము
అతిశీఘ్రముగా నొనరింపవలయు ననిత్వర పెట్టెడు మనము
నానాధుఁడు నాకడకురావలయుఁ గాని కొదువపనియెల్ల
పూనిక నేదలఁచుకొన్నఁ జేయ పోవునసుమాట కల్ల॥

గీ. అనుచు సంతోష వారాశి ♦ యందుఁదోఁగు
సుదతికి వ్రతంబుఁ జేయఁగ ♦ శుభ దినంబు
రేపెయని నిశ్చయించి య ♦ త్తాపసుండు
మరల నిట్లువచించె న ♦ మ్మానినిఁ గని.

మం జ రి.

దానమొవరికీయనెంచితివి సత్యాదేవీయని యడుగ
నేనితరులకిత్తునె సత్పాత్రుఁడ వీవు నాకడంగలుగ
తప్పక రేపటి వ్రతసమయమునకు దయచేయవలయుఁ దాము
యెప్పటికిని తమయాశీర్వాదమునే కోరుచుందు మేము

అనిన ముని సంతసించి యింక నేజనియెదనంచు వచింప
చనువున సత్య నమస్కరించి యనిపెను మదిఁగుతుకము నింప॥

గీ. అట్టి నారదమౌనీంద్రు ♦ ననిచి కృష్ణుఁ
డేఁగుఁదెంచెడు సమయ మ♦య్యెడిని నీవు
నతని రానీయవలదని ♦ యాత్మ సఖిని
పనిచి చనె సత్యయుఁ గోప ♦ భవనమునకు.

మంజరి.

శ్రీకృష్ణుండట రుక్మిణియొసఁగిన విందునారగించి
తేకాంతంబున నాయమమోదంబెల్లఁ బోనసుతయించి
తానొనర్చిన నిరాదరమున సత్యాసతి తపించుననుచు
మానసమునఁ దలపోసి సత్వరంబవసంతకయుతుఁడగుచు
సత్రాజిత్తనయాశుద్ధాంతము సమీపమునకుం బోయి
మిత్రునకిట్లనె నటఁగావుండిన మొలఁతఁ జూచి ఫణిశాయి.

గీ. ఏనొనర్చిన తప్పున ♦ కిందువదన
కోపగించి నన్ రానీయఁ ♦ గూడదనుచు
ద్వారమునఁ గాఁపువెట్టె నీ ♦ వనితవింక
పొలతి చెంతకు నేనెట్లు ♦ పోవువాఁడ.

గీ. ఏను వచ్చుచునుంటినం ♦ చిదియెఱింగె
నేని మరియును బింకముఁ ♦ బూనుఁ గాన
సఖుఁడ! నీవేగి దాని మో ♦ సంబు జేసి
నా ప్రవేశ విధానము ♦ నడపుమయ్య.

మంజరి.

అని వారిపంచిన వాభూసురుఁడా ద్వారమును సమీపించి
చనఁబోయిన యాకఱుపదనుగల చాన యతనినదలించి

బేహాగ్—చతురశ్రం.

దాసి-పోవలనుపడకు నిలు | నిలువుమచట పలుకవేమి నిన్నే బాపడా |
దేవిసెలవులేదెవ్వారికేకని | తెలుపుచుండఁగనె చెవుడా॥ పో॥
వసం-ఓసీ? నావంటి బ్రాహ్మణుని డాసి? | కనుగానకిటుల పడఁద్రోసి |
కారులు పేరిలేదవే ? దాసి ! | ఆవాసుదేవు చెలి కాఁడనునే
నెవ్వఁడనెఱుఁగవె నావాసి॥
దాసి-అంబుజనాభుండెచ్చట నీవాం | టింబరతెంచితివేల ? యిటకు వై
శంబ తెల్పుమీ మహారాజమిత్రంబే! హా! గుఱుతింపనైన॥ పో॥

మంజరి.

దాని మాటవిని తాబెదరింపండలఁచి యనియెఁ జెలిఁజోడ
దానినె సత్యాదేవికిఁదెల్పఁగ నేనిటకు వచ్చినాఁడ
పరమభక్తితో పతిదైవముఁగా భావించుచు బూజించు
నరవర్ణిని రుక్మిణియింటనె యిఁక వాసుదేవుఁడు వసించు
తన్నుచుఁ బ్రదివ్వెలబెట్టెడు మీసాత్రాజితినెమ్మొగమేని
మెన్నఁటికిని జూడఁడు శ్రీకృష్ణుండింతనుండి చలమూని.

గీ. అనిన వెఱఁగంది దాసి యి ♦ ట్లనియె నతని
కక్కట వసంతకా! యిది ♦ నిక్కమంబె ?
దేవికీమాటలన్నియుఁ ♦ దెలిపి వత్తు
ననుచు నదితారె ♦ కృష్ణుండు నటకుఁజేరె.

మ. అరవిందాక్షుఁడుఁ జేరఁబోయి కనె శు ♦ ద్ధాంతంబునం దీవ్ర కో
ప రసావేగ విఘూర్ణమాణ నయనా ♦ భ్రాంతసన్నిపద్బాష్ప సం
కర వక్షోజములంకరిష్ణు సవము ♦ క్తాదామ దైన్యవ్యథా
తుర లావణ్యా మయాంగధామఁ దనము ♦ ద్దంభామ నిక్షేమనుర్.

మంజరి.

కసి తొక్కుచుఁ దారుచు వెనుబాటునఁజని యామెకనులు మూసి
ఘనవేణి చిరాకునఁ బాపి నేసాని కరముల నవలఁద్రోసె
కోపహరణ వాక్యములనేకములు గోవిందుఁడు పలికియుంచె
దీపించెను కోపంబున సత్యాదేవి మరియు భీష్మించె.

ఉ. ఎంతఁగఁబుజ్జగించిన నొ ♦ కింత ప్రసన్నత నొందకున్న యా
కాంతకు వేషభంగిఁ గుతు ♦ కంబొనఁగూర్పఁగ నెంచి శౌరియుం
జెంతకుఁజేరి యిట్లనియెఁ ♦ జేడియ! నా సతులందు నిన్నె ప్రే
మింతుగదా మదీయ సరస ♦ మే యిటునన్ను నిరాకరించుటల్.

గీ. అనిన సత్యావధూటి యి ♦ ట్లనియె నేర
మేమి వినయము! నన్నిట్టు ♦ లేడిపించి
జ్యేష్ఠయింట విందారగిం ♦ చినదికాదె
నట్టి నాపయిఁ బ్రేమకే ♦ నా? ముకుంద.

చ. అనవిని కృష్ణుఁడిట్లనియె ♦ నబ్జముఖీ! మఱపొందినావె నీ
చనవును గోరికాదె త్రిద ♦ శాధిపుఁదూలిచి పారిజాతముం
గొని భవదీయ కేళివని ♦ నాటితి వెక్కటి గాఢ శైల నీ
మనమునఁనుండు కోరికల ♦ మానిని! కోరుము యిప్డుతీర్చెదన్.

గీ. ఎపుడునీకు వశుండనై ♦ యిటనెయుందు
నేని నీవంతతోనె సం ♦ తృప్తిఁజెంది
నన్నిఁకేదియుఁ గోరవం ♦ చెన్ని నిన్నుఁ
గుపితఁగావించి వరములఁ ♦ గోరఁజేతు.

మంజరి.

అనిహరి పల్కినమాటలుపేసుల కమృతపు సోనలఁజాలి
తనరిన సంతోషించి సత్య యాతనిబిగికౌఁగిట సోలి

హృదయేశ్వర నీమాటలనిపుడే నెట్టుల నమ్మఁగవచ్చు
ముదమారఁగ నాకోరికెఁదీర్చినపుడుగద సంతసమిచ్చు
ననినఁ బ్రేయసీ! నామాటలంతయుం దంతనమ్మకములేదె
వినుమిపుడీవెడియైన నన్ గోరుకొని పరీక్షింపరాదె.

ఉ. వనరుహనాభుఁడిట్టు లని ♦ వార్యగతిం బ్రణయాభిబద్ధుఁడై
యునఁ దనముద్దుసెల్లఁడగు ♦ నట్టి సుకాలము వచ్చెనంచు నె
మ్మనమునఁబొంగి యిట్టులను ♦ మాధవ యివ్వెడఁ బుణ్యకవ్రతం
బు నొసరుపం దలంచితిని ♦ పూర్ణకృపన్నిరవేర్చి కావవే.

తే. గీ. దేవమునివరుఁడనాఁడు ♦ తెలిపె నావ్ర
తంబు సర్వార్థ సంసిద్ధి ♦ దాయకంబ
టంచు నేదానిఁ జేయఁగా ♦ నాసపడెద
నంబుజాతాక్ష నీసహా ♦ యంబు కొరకు.

మంజరి.

మేలు మేలు సత్యానీచరితము మిక్కిలి శ్లాఘాపదము
శీలవతుల మేలుబంతివై సుశ్రీకవగుమవను పదము
ఇకసునిఁగా నన్నవమానించితివే? నాపున్నెపుఁ బంట
వ్రతమఖిలాభీష్టప్రదాన తత్పరము శుభకరంబంట.
నాగతీతమహిమాఢ్యుఁడైన దేవమౌని తెల్పెడునంట
యాగర్భ శ్రీమంతురాలు సత్యాదేవి చేయునంట
యింతకంటెఁ గావలసినయది నాకేమున్నదిఁ చూడ
సంతసమునఁ జేయుమానీ యభీష్టార్థంబు లొసఁగువాఁడ.

మ. వనితా! నీకిపుడేమి కావలయునో ♦ వాంఛింపు మవ్వారిగా
ధనమా! కాంచనమా. గృహారామములా♦ధాన్యంబులాభూషలా

ఘనదంతీంద్రములా హయప్రచయమా ♦ గ్రామంబులా చేడెలా
మణులా వస్త్రములా సువాహనములా ♦ మాన్యంబులా గోవులా.

ఉ. నావుడు సత్యయిట్టులను ♦ నాథ! భవత్కరుణాకటాక్ష వీ
క్షావిభవంబుచేతధన ♦ సంచయమాది సమస్తవస్తువుల్
ప్రోవులుకాఁగ నాకడ న ♦ పూర్వగతిన్ రహియించుచుండు నిం
కేవియు వద్దునాకు నలి ♦ నేక్షణ నీదగు ప్రాపుగోరెదన్.

మంజరి.

తెలియలేదు నీభావమునాకని దేవ నుతుండనినఁ
గులుకుచు నదియేదియొ నీవె తెలిసికొనుమనియెఁ జంద్రవదన.

తే. గీ. ప్రాణనాయక! పుణ్యక ♦ వ్రతముఁ జేయు
భంగి తెలియునె? యనిసత్య ♦ భామయడుగ
సతత నారీపరీరంభ ♦ రతమనస్కుఁ
డనఁగునేనేడ వ్రతముదేఁ ♦ డ యనెశౌరి.

మంజరి.

"ఆలస్యాదమృతంవిష" మనియెడు వాక్యోక్తి ననుసరించి
జాలముసేయుట మేలుకాదనుచు సత్యభామ వాదినెంచి
వ్రతమనఁగా భర్తృదానమని చెవిఁబలుకుచు లజ్జఁగొనియె
నతిచింతితుఁడుం బోలె నటించుచు హరియాపె కిట్లనియె.

శహనారాగము - రూపకతాళము.

ఇంతయేనా నీప్రేమమో | యిందీవరనయనా॥ యింత॥
కాంతరో నా ప్రణయము నీ | కింతలోనె వెగటాయెనా
సుంతయైన నెనరుఁజూపక | నింతి యీపగిదిఁ జేసితి॥ ఇంత॥
మిత్రా॥ మానినీ నీవచోమృత |మానినీకంటె నితరము

మానినీదగు పరమాభి | మానినీత్వము మనంబునఁ
గాని సేవించునాకిటుఁ | గానినీ వినఁగఁ గోలఁ
గాని సిగ్గిడితిముఖరా | కానినీశహానాయుం॥ దిం॥

తే. గీ. అట్టులైన సంతోషమే ♦ యగుచుగాని
దానమెవ్వరికీయఁగఁ ♦ దలచితివని
వెన్నుఁడడిగిన మిమ్ముసే ♦ విఱచు నార
దునకె యీభర్తృదానమి ♦ త్తునె సత్య.

తే. గీ. అపుడు శ్రీకృష్ణుఁ డిట్లను ♦ సకటసత్య !
చేతులారఁగ నీసేవఁ ♦ జేయఁగలను
గానిచేయఁగఁ గలనె యా ♦ కలహాభోజి
పాదసేవ నన్నిటుజేయు ♦ భాగ్యమగునె.

సీ. జిలుగుబంగారు దు ♦ వ్వలువఁ గట్టుటమాని
కఠినవల్కలములఁ ♦ గట్టుమనునో
సలలిరచందనా ♦ దులనుఁ బూయుటమాని
బూషిదనెమ్మేనఁ ♦ బూయుమనునో
రత్నముక్తాది హా ♦ రములఁదొడ్గుటమాని
తులసిపూసల పేర్లఁ ♦ దొడుగుమనునో
నవ్యకాంతానిరం ♦ తరయోగమునుమాని
యోగాసమనమట్లె ♦ యుంచుమనునో!

తే. గి. మఱియు నెయ్యది చేయుట ♦ మానుమనునో
యెయ్యవి యొనర్పుమనునో య ♦ తీశ్వరుండు
భసితభూషితుఁడాహరి ♦ భక్తుఁడా వి
రాగి శేఖరుఁడకటా ♦ రాజవదన.

మ. ఇటులెంతే ముదితంబుగా బలుకు బ్రా ◆ ణేశానునిం గౌఁగిటం
గుటిలాళి శిరోజహస్తుకొనియో ◆ గోవింద ! నీకట్లు సం
కటముల్చేకురఁ జేసునే మునికి రొ ◆ క్కంబుందులందూచి యు
చ్చుటనే యిచ్చెదనన్నఁ గైకొనెద నీ ◆ శా ! నన్ను మన్నింపుమా.

మంజరి.

మిన్నుమన్నుం గానకపల్కుదు మెంతుకకనె హరిపీక
నన్నుఁదూఁపఁగల ద్రవ్యము నీకడ నున్న నెచేయుదుగాక
కాకయున్న మోసముసంభిలునో కాంత! యిందుచే మనకు
లోకులు గేలియొనర్తురద్ది యాలోచింపుము త్వరపడకు.

తే. గీ. ఒక్కకృష్ణుని ననవేల ◆ నొక్కవేయి
కృష్ణులం దూఁపఁగల్గిన ◆ పృథులధనము
కలదు నాకడ నాథ ! నీ ◆ కరుణచేత
నంపులకు నీవు సందియ ◆ మందనేల.

మంజరి.

అట్టినమ్మికము కల్గియున్న వ్రతమాచరింపుమిక రేపె
నెట్టనసిక పోవుదము దెసికయున్ వేగుచుక్క పొడచూపె
నీసపత్నులకు నాబంధుగులకు నీ సవడిఁ దెలుపకుమీ
యీసునవారలు విఘ్నముసేయఁగ నెంచెదరు పదిలము సుమీ
అని తెలుపుచు రేపటికార్యక్రమ మాలోచింపఁగ వేడి
దనుజాంతకుఁ డంతర్భవనమునకు దయచేసె సత్యఁగూడి.

తే. గీ. నవనవోత్ఫుల్లకమల కా ◆ నన విహార
కలితకాసార శీతల ◆ జలపరిప్లు
తిసురభిళశైత్య మాంద్య వి ◆ దృష్టగంధ
వాహపోతముల్ తెల్పెఁ బ్ర ◆ భాతమగుట.

మంజరి.

అంతట సత్యాదేవి సుస్నాతయై దువ్వలువంగట్టి
వింతగ నానారత్నద్యుతిచే వెలుఁగు భూషలంబెట్టి
పురహితుఁ గాపురమున్న మహీసుర పుంగవులను రావించి
గురుపతనంబున దనకడఁగల కనకాదుల సమకూర్పించి
సమయమునకు వచ్చిన నారదుఁడగు సపర్యనారాధించి
రమణుతోడఁగూడి పూజా మందిర ప్రవేశ మొనరించి
సమ్మతిఁదనయిష్టదేవమగు భాస్వంతుని పూజనొనర్చి
పిమ్మట వ్రతాంగపూజాదికమును విధివిధానముగ తీర్చి
మునినాయక ! యిఁక మద్భర్తృదానమునుఁ బుచ్చికొమ్మనవుడు
మనమున నాలోచించుచు జ్ఞాపకమునవటించి నారదుఁడు.

తే. గీ. చేయి విడలించుకొనుచు నో చేడె ! నీకు
నొక్కమాటఁజెప్పఁగ మఱి పొందినాఁడ
శౌరితోఁ బారిజాత వృ క్షంబుఁగూడ
దానమీవలెనన్న న త్తన్వి పలికె.

ఉ. తిలకలంతనొందెను ము నీశ్వర నన్నుఁ గృతార్థఁజేయఁగా
జాలిన యీపతింబు కొన సాగు ముఖ్యముకాని దానమీఁ
జాలనె? తుచ్ఛవృక్షమును సంశయమేల గ్రహింపుమయ్య నా
పాలిఁటి పారిజాతముయి పద్మదళాక్షుఁడె నాకుఁ దక్కఁగన్.

మంజరి.

అనిపలుకుచు చెలిచేనా వృక్షము నచటికిఁ గొనిరాఁజేసి
మునివర ! పిమ్మటిపనియేమన నిట్లనియె నాతపోభ్యాసి
కాంతరో ! పూసరమున నాలరువునఁ గట్టుము పతిననిపనిచె
కాంతునిఁగట్టుట యెట్లని లజ్జాక్రాంతయై యూపెసలిచె.

తే. గీ. సత్యయిట్టులలజ్జావ ♦ శంవదయయి
యూరకుండినఁ గృష్ణుఁడ ♦ య్యువిదముగుద
తనమునకు గర్వమునకు స్వాం ♦ తమున నవ్వి
యిట్టులనియె సయ్యమకోర్కి ♦ యినుమడింప.

ఉ. సిగ్గిలనేల? బాల! ముని ♦ చెప్పిన పుణ్య వ్రత-మొనర్తునన్
పగ్గెనుబూనితీ దివిజ ♦ పాదపశాఖను నన్నుఁగట్టి యే
య్యెగ్గకుండ దానముగ ♦ నిచ్చిననుం దులఁ దూఁచి కొనన్
లగ్గగు వెంటనే వ్రత ఫ ♦ లంబును నీకు లభించుసిస్త్రీకిన్.

మంజరి.

ఈగతిఁ బ్రాణేశుఁడుఁ దన కోరిక కింత ప్రోత్సాహమొసఁగ
నాగజగామిని యన్నొనర్ప నందాత్మజు సంతసమెసఁగ
అట్టులు సతిచేఁ బ్రేమపాశమునఁ గట్టఁబడు నలినిఁగాంచి
పట్టరాని సంతసమున నారదుఁడిట్లను హరిఁగీర్తించి.

కామవర్ధనిరాగం - ఆదితాళం.

ఎవరెఱుంగఁ గలరీశ్వర విలాసము॥ ఎవ॥
భువనత్రయ సృష్టిస్థితిలయములఁ | బొనరించెడుమహానుభావుని లీలల
నిరతతపోవ్రత | నియతిఁగృశించెడు
పరమయోగి హృ | త్పంజరములనైన
సరసిజభవాది | సకల సురనికర
స్థిరతర దృఢభక్తి | పాశములనైన
నరయఁగఁ గట్టువడక వేదాంతని|కరములచేఁ దెలియఁబడక నెందుఁ
గన నదృశ్యమై చన నగమ్యమై | విన నవేద్యమై కొన నసాధ్యమై
పరగెడు తేజము కట్టుపడియె శ్రీ | హరియొక కామవర్ధని చేతనాహా.

తే. గీ. అపుడు నారదమునికి స ♦ త్యావధూటి
దానముగ దారవోసె నై ♦ త్యాసహిష్ణు
లోకవిద్వేషి లోకని ♦ రాకరిష్ణు
శ్రీమనోలంకరిష్ణురో ♦ చిష్ణుఁగృష్ణు.

మంజరి.

ఆవల హేమ మయంబగు త్రాసున యదుకులశేఖరునుంచి
తీవరముగఁ నొక వారపుసొమ్ములఁ దెమ్మని సకియొంబంచి
తులయందుననిడి శ్రీకృష్ణునితోఁ దూగకున్న నీక్షించి
మెలఁత మరొక టింకొక్కటియని తనమేని సొమ్ములందుంచి
యెంతకుఁదుల కదలకయుండినఁ దన యేడువారపుల సొమ్ము
పంతముతోనుంచినఁ దులాకోటి వంగదర్యాను లనమ్ము
జనకుఁడిచ్చిన శ్యమంతకమణిచే సంఘటిలిన కాంచనముఁ
గొనితులయందుంచినఁ గలుగదయెఁ గొంచెముం బ్రయోజనము.

తే. గీ. అట్టి చిత్రసంఘటనము ♦ నరసిసత్య
చింతపడి నారదా! యేమి ♦ చిత్రమిం-క
బరువు నాకాంతుఁడున్నాఁడె ♦ భళి త్రాసు
మోసగింపదు కద యన్న ♦ మునివచించె.

కం. త్రాసున నింతయుఁ గలుగదు
మోసము తెప్పింపుమింక ♦ మద్దియ! ధనమున్
వేసరక తూఁచికైకొను
మీ సరసీజాక్షు జాల ♦ మేలా యికన్.

సీ. అనిమునిపల్కిన ♦ నౌఁగాకయనిసత్య
జనకుఁడిచ్చిన ధన ♦ సంచయంబు

రాజులగెల్చి మఱి ♦ గారియిచ్చినద్రవ్య
మును పైనతోఁగూడఁ ♦ బోఁగుపుజేసి
తులయందుఁ బడవైచి ♦ తూగకుండుటఁగాంచి
దైన్యంబుతో నారద ♦ దా! ధనంబు
చేతఁగాకున్న ధ ♦ నేతరంబున నైనఁ
దూఁపనచ్చునొకొ పె ♦ తోయజాక్షు
తే. గీ. ననిన సాధ్యంబైనచో ♦ నష్టచేయ
వచ్చునని మునివచియింప ♦ వాలుగంటి
తనదు సర్వపదార్థముల్ ♦ తూఁచినందు
బెట్టె హరిఁదూఁపఁజాలక ♦ బెగ్గడిల్లె.

మంజరి.

ఏమిసత్య నిశ్చేష్టితవై యిటు లేల చూచుచున్నావు
ఈమాత్రమె యగునా నీకడఁ గల యెల్లపదార్థపుఁబోగువు
కోటికృష్ణులంగూఁచెడ ధనమునకుం గొదువయే లేదంటి
సాటి వనజ నయనలలోపలఁ బెలుచన్ నగుబాటుగంటి

సీ. సత్య! నాచెప్పిన ♦ నరణిఁగృష్ణునిఁగూఁచి
కైకొనలేనైతి ♦ కానని తెఁడుఁ
బారిజాతంబునా ♦ పాలయ్యె సన్యాసి
నేవీరలను భరి ♦ యింపఁగలనె
విక్రయించెదఁ గృష్ణు ♦ విపణివీథులఁ బెట్టి
పారిజాతము సుర ♦ పతికొసంగెద
ననుముని వాక్యము ♦ ల శనిపాతములట్లు
వీనులుసూడిన ♦ వెలదియడలి

తే. గీ. దాసదాసీజనుల వ్రత ♦ ద్రష్టలఁగని
యయ్యమాకృష్ణుఁ దూఁపరా ♦ రయ్యెపిందు
వస్తువాహనముల నిందు ♦ వైవరయ్య
యనుచు వగచుచుఁ గష్టున ♦ కనియెనిట్లు.

కేదారి - చతురశ్రగతి.

అలుకా నాపైయదుకుల | తిలకా
పలుకాడవు సత్కృపచిలుకగ | నలుకా
బలుకాకల పాలైమనమున | గలకాలమునిను వలచుచు నుందులకా |
కులకాంత యిటులకాంచు ది | గులుగాంచియుఁ బలుకాడ
వింకేదారి.

తే. గీ. మాయనజ్ఞ లేకయనీవు ♦ మాటలాడ
రాదుకృష్ణా! యటన్న నా ♦ రద నిగాంచి
యంతరంగము రోషశో ♦ కైకనిలయ
మైనగన్నీరు నించు చ ♦ య్యతివపలికె.

ఉ. ఏదియొమేలుసేయ మది ♦ నెంచినవాఁడవపోరె వచ్చి దు
ర్వాదమొనర్చి యీవ్రతముఁ ♦ బల్కి విభుం గయికొంటివెంతయో
మోదముకల్గలేదె? యదు ముఖ్యుని నంగడిఁ బెట్టియమ్మెదే?
నాదగు కాపురంబిటుల ♦ నారద! నవ్వఁగఁ బాలుసేయు దే.

మ ం జ రి .

తన్నిటు శోక భరంబున నాడినతరుణి పల్కులాలించి
వెన్నుఁడ లెమ్మికపోవఁగవలె గడువేగ గైకొనువిపంచి
యోగదండమును స్పటికాక్షమాలయును నియ్యవె కైకొనుము
ద్యోగంగా జలపూరితమ్ముఁ గమండులువు గూడఁ జేకొనుము

అనితరకడగల వస్తువులను కృష్ణునకున్మోదంగ నొసంగి
కొనిపోయె నతనిని విక్రయింపగాఁ గోపికలుం దిరిగి

మోహనరాగం - ఆదితాళం.

కొనరయ్య శ్రీకృష్ణుఁ | గోపికలారా మీరు॥ కొన॥
ఘనతర కరుణారసపయోనిధిన్ |
గుణనిధిన్ కేశవశేవధిన్॥ కొనరయ్య॥
మిత్రి॥ వ్రతముః దానముఁ గానిడిమరలఁగ
నితనినిదూఁచు కొనఁగఁజాలక స
ఖ్యాలితో సత్యా చేపి యొసఁగనీ
గలినమ్మోద భరింపజాలక లోకమోహనుని॥ గొన॥
తే. గీ. నాథునీరీతి సంగడి ♦ విధనమ్మ
నారదుఁజూచి శోకభి ♦ న్నయయితనదు
గర్వమునవి నాభిజాత్యముం ♦ గట్టిపెట్టి
బయలుదే: వెంబడి సత్య ♦ భామయపుడు.

భాగేశ్వరి—ఆదితాళం.

అకటా యెంతటి వికటాపద వాటిల్లెన్ | ఔరా ఔరా ఔరా॥
సుకరంబనియూ సురముని చెప్పిన | వికలనై చేసి వేమరునైతిని |
యికనేగతియో విభునింగొనఁగా | భరింపం దరంబే హరిం
బాసినం | బ్రాణముల్ నిల్చునేనాకున్॥
మిత్రి॥ సరినారుల నగ్రగణ్యనై యూ | సరికింగృష్ణునను రాగాస్పదనై |
పరమపురుషుఁడగు ముకుందుని వామ | భాగేశ్వరినైన నాకీ
నాటికిన్॥ అకటా॥

మంజరి.

యీ మాటలు వినంగనుంగొని మునిశేఖరుండింకొక వీధికి నేగ
నాయకు పోఁగడఁ దెలియ లేక యున్నాతియు వగలందోఁగ
శౌరినిట్లనేక పథములంగొని చనుచు సత్యనలయించి
నారదుండచ్చట గుమిగాఁగూడిన నరవరులను వీక్షించి.

కల్యాణి—ఆది.

మిత్రి॥ సతత తపోదాన వ్రతనియమ
ప్రతతిచేత్రనైనఁ జిక్కనివాఁడు
అతిసులభముగా దొరుకుచున్నాఁ
డయ్యలారా! సకలజగత్కల్యాణుని॥ గొనరయ్య శ్రీకృష్ణు॥

తే. గీ. అనుచుపల్కిన నచ్చటి ♦ యదుతనయులు
మూఢభక్తి పరాయణు ♦ లుగ్రుండు వెనుక
లజ్జితుక నమూరెమాకృష్ణు ♦ నమ్మకొనఁగ
పేఁడెవండని మానిందు ♦ వెంబడించి.

గేయము.

కొట్టుకొట్టుండి కొట్టుండనే। బుఱ్ఱ పగుల॥ గొట్టు॥
సత్తెబామ దానమిస్తె। మాత్తరం మా సిన్నికృష్ణు
నెత్తికెత్తుకంట యీఁడి। నెత్తిమీది పీసురాల॥ గొట్టు॥

తే. గీ. ఇట్లు నారదుఁ గొట్టనుం ♦ కించుచున్న
వారి వారించి శ్రీహరి ♦ పల్కెనిట్లు
సత్య దానమొసంగె నే ♦ సమ్మతింప
నీతఁడు గ్రహించె మీకిది ♦ యేల పొందు.

కం. అని మందలించి పంపినఁ
జనిరా యాదవులు పిదప ◆ సత్యసపత్నుల్
చనుదెంచి యీవిధంబు
న్ననిసత్యంగనిసిముసిని ◆ వేఁడ సతిఁడ నెన్.

సీ. సకల చరాచరే ◆ శ్వరుఁ దూఁపఁజాలిన
ధనమున్నదే భక్తి ◆ ధనముగాక
దైత్యారిలోఁ గొను ◆ ద్రవ్యంబుకలదె యీ
ద్రవ్యముభక్తి యనెడు ద్ర ◆ వ్యంబుగాక
హరి వశ్యుఁ జేయు ప ◆ దార్థంబు కల్గునే
ధరభక్తియను పదా ◆ ర్థంబుగాక
తులసీ విభూషణుఁ ◆ డూఁచు తత్త్వము వేఱె
తెలుపనే భక్తి త ◆ త్త్వంబుగాక

తే. గీ. సింతపోటికి సుస్థిరుఁ ◆ డెన్నఁడేని
యొక్క తృణమును తూఁగునా ◆ మూఁచెనేని
దూఁచవచ్చు శ్రీకృష్ణునిఁ ◆ దోయజాక్షు
లార! యన సత్య గారామాట ◆ లాలకించి.

మంజరి.

మునినాయక యట్టి సద్భక్తురాలు ◆ భామినెవ్వదయిన నున్నఁ
జని ప్రార్థించి యిచ్చోటికిఁ గొని రాఁజాలుదుఁ దాపసి మీరు
చెప్పుమనుచు నెంతయు ప్రార్థించెను చేసేమీఁగని యామౌని
గొప్పభక్తురాలు రుక్మిణి వేఁడుకొని తేఁజాలి లివేసి.

తే. గీ. అనిన నారదుమాట హేం ◆ ఛనము గాఁగఁ
దలఁచి తననాథునడిగి యా ◆ తండుగూడ
నదియె నిక్కంబనంగ న ◆ య్యంబుజాక్షి
మనమునందుఁ బశ్చాత్తాప ◆ మినుమడింప.

సీ. ఖిందారగింపఁగఁ ♦ బిలచినఁబోవక
ప్రాణేశుఁగూడఁ బో ♦ వలనదాఁటి
నంతతోఁ సుండక ♦ నతికఠినాలాప
ములఁబల్కి యాపెఁ జెం ♦ తిలఁగొనర్చి
తదిగాక నత్తింట ♦ నడుగుఁబెట్టినదాది
యెన్నఁడుఁ బగతోఁడ ♦ నేకడఁపతి
నట్టి రుక్మిణిచెంత ♦ కరిగి నేఁ జేసిన
చెనటి కతలనెట్లు ♦ సెప్పుదాన
తే. గీ. నెట్లు ప్రార్థింపగలదాన ♦ నేనుసేయు
దాన నెల్లను నాకిది ♦ తప్పదింక
ననుచుఁ దులసిని బూజించు ♦ కొనెను సవతి
పజ్జకుంజని కాళ్లపైఁ ♦ బడివచించె.

ముఖారిరాగం - రూపకతాళం.

అక్కా! నీపాదములకు । మ్రొక్కివేఁడెద॥ అక్కా॥
మిక్కిలి దీనసగునాకు । దిక్కునీవెయనినమ్మితి॥ అక్కా॥
నా యవినయ కార్యములను । నయముగాఁడ క్షమియింపుము
శ్రీయదు శేఖరుని ప్రాణ । నాయకుని నీవీక్షింపుము
మిత్ర॥ ఆయతి కపటంబున న । న్నియెడ మోసగించి కొని
పోయి విపణి నమ్ముచుండెఁ।దోయజాక్షు నరక ముఖారిని॥ అ॥

రుక్మిణి - కాపిరాగం - చతురశ్రగతి.

ఏమనిమది నెంచి । యీగతినొనరించి॥ తేమని॥
భామరో మనపాలి । భాగ్యమయినయా
సామజవరదుని । సామాన్యుఁడనుకొంటె॥ యేమని॥

మిశ్ర॥ ముదితా సర్వోత్తముఁడగు నాథునిఁ | బడసి దానమిడ
నోదవు ఫలమేమి | మొదవును దానమొసంగదలచుకొ
న్నదివత్సముఁ గోరుట | కాపిచ్చిదాన॥ మేమని॥

సత్య॥ చ. జరిగినదానికిట్లు పలు ♦ సారులు చెప్పకుమమ్మ నీమహా
త్త్వెఱుఁగక ప్రేలునాపలుకు ♦ లిప్పుడు నీమదినుంచకమ్మ యె
త్తరగునసైన నాథుఁగొను ♦ తీరు మదిందల పోయవమ్మ నా
గరువము వీడి నిన్నుఁగల ♦ కాలము కొల్చెదనమ్మ సోదరీ.

మంజరి.

అని దీనాననయై వేఁడుసత్యఁ గను నయించి యొకలికి
వనజోదరుఁ డేమని యానతిచ్చె వినుపింపుమనుచుఁ బలికి
ఆయమచే నావిధమంతయు విని యతి సమ్మోదమునొంది
పాయకపోదము పదయనిన సత్యభామ యిదివిని వగగుంది

తే. గీ. అక్కరో మేరుపర్వత ♦ మంతపొడవు
ద్రవ్యమునునైనఁ దూఁపఁగాఁ ♦ దరముగాని
ధవునిఁదులఁదూఁచ శూన్యహ ♦ స్తములతోడఁ
బోదమందువు నేనింకఁ ♦ బోగులవలెనె॥

తే. గీ. అనినరుక్మిణి యిట్లను ♦ సకట సత్య
లోకజాలంబులను బొజ్జ | లో ధరించి
నట్టి శ్రీకృష్ణ ధనముచే ♦ నగునె తూఁప
వెఱ్ఱిపడుచ యిట్లనెదేల వెఱ్ఱిపడుచ.

మంజరి.

అయినను నీవన్నయట్లుగా శూన్యహస్తములతో నేను
ప్రాణేశ్వరు దర్శనముఁ జేయఁగా భావ్యంబుగాదు పోను

కావున విష్ణుప్రియయని ముల్లోకంబులఁ గీర్తింపఁగన్న
యీవృక్షరాజమగు తులసిని దళ మిపుడుకొంపోదమన్న.

సత్య:—కం. కలహాశనుఁ డొనరించిన
యలజడిచే వెతలనొంది ♦ యలసిన నాతోఁ
దులసింగొని పోవుదమని
పలికెద వక్కట! యిదేటి ♦ పరిహాసంబో.

మంజరి.

అనవిని రుక్మిణి సత్యతో నిట్లనియెనమ్మ నీతోడ
చనునే నావంటిదానికిని స్వేచ్ఛగఁ బరిహాసంబాడ
తులసియనఁగ నీమనమున నేమని తలఁచితివో తెలియలేక
తెలిపెదవినుమా వల నీయిష్టము తీరఁగునజేయుదుగాక.

సీ. ఏదేనికోట నొ ♦ క్కించుక యలికినఁ
బాప మహాటవుల్ ♦ భస్మములగు
నేమాత కొక్క చెం ♦ బెడు జలమిడువార
లిహపర సుఖముల ♦ నెనయుచుందు
రేతల్లి నెపుడుఁ బూ ♦ జించెడు వారింటఁ
గాఁపురంబుండును ♦ కలిమి చెలువ
యేధాత్రి దళ మొకఁ ♦ డేని మాల్యందాల్పఁ
బ్రకృతియంతయు భక్తి ♦ వశతఁగాంచు
తే. గీ. నట్టి తులసిమాహాత్మ్య మ ♦ నన్యమగుట
శ్రీమహాలక్ష్మికిం దుల ♦ సికిని భేద
మింతయును లేమ కావున ♦ నీ తులసియె
తగును చెల్లెల శ్రీరమా ♦ ధవునిఁ దూఁప.

శ్రీరాగము—త్రిశ్రజాతిలఘు.

తులసీ క్షీరాబ్ధిజన్మ | వడసి మాధవుని ప్రేమ గనసి | యతిలోక మహిమ వెలసి | భక్తులను ప్రేమను నోలసి | పరిపాలింతువు మది దెలసి॥ తులసీ॥

శ్రీలలనా స్వరూపవసి | మూలము ముమ్మూర్తులక | గి
సాలముఖిలదేవముల వి | శాలమధ్య మాదిత్యుల
వాలాయముదాల్చి దురిత | జాలము దోలెదునటఁ శ్రీ॥

తే. గీ. అనుచుఁ దులసీమహాదేవి ♦ సమిత భక్తిఁ
బ్రార్థనమొనర్చి మానస్సాగు ♦ వలఁగొనినదిఁ
బ్రీతి తత్పూర్వకమ్ముగఁ గృష్ణయు ♦ బ్రినమహాత్మి
రొక దళంబును శిరమున ♦ నుంచుకొనియె.

మంజరి.

పదఁపడి పరియొక దళముగఁ గనఁ గృష్ణుఁ బర్ణంబుఁ బంపించి
పదపాదమని సత్యభామతోడం బంధువులుఁ యరుదెంచి
సరసీరుహాలోచన పాదకమలయుగళమునకు నెఱఁగి
జరిగినవృత్తాంతము సకలంబును సురమునిచే తానెఱిఁగి
తనప్రాణేశ్వరు చేత ననుజ్ఞంగొని తులఁదూఁపం గోరి
మొనసినరుక్మిణి వారించుచు నిట్లనియె వేల్పుజడదారి.

మ. ఇపుడీరుక్మిణి యేపదార్థమునవే ♦ నీకృష్ణునింటూఁచ భ
క్తవశాధీనత నింక నేడు మొదలీ ♦ కొండాడె స్వాధీనుఁడౌ
నపుడే వేమునుకొన్న నేమిఫలమో ♦ యబ్జాక్షి నీస్వాంతమం
దిపుడే యోచనఁజేసి చేయుఁడగు నే ♦ దెల్లైన సాత్రాజితీ.

అఠాణరాగం - రూపకతాళము

ఇంకను నీమాయకునే । జంకుదునా పోరుదిండి॥ యిం॥
శంకలేక దొలఁగరుక్మిణి । పంకజాక్షు మహిమఁదెల్పె॥ నిం॥
పరమభక్తురాలు హరికి । పట్టపుదేవి యటుకాన
మురహరుఁడాయమ యింటనె । మొనసియుండుఁబో
పరమకృపాబ్ధి నాకొక । పరదర్శన మొసఁగుచున్న
నరుడుగా బ్రహ్మానంద । భరితురాల నగుచుంటిద॥ నిం॥
మిత్రి॥ తెలిసికొంటి నామాహాత్మ్యముఁ । దొలఁగింపఁబూని యీకథ
నలవరి చెదీనికిని । జలరుహాలోచనుఁడనా॥ యిం॥

తే. గీ. అనిసపత్నీ కృతాదూర ♦ మగు మవశిత
భర్తృకీర్త్యాభి మానసా ♦ భావమగుచు
ప్రేమదైవతి విశ్వాస ♦ భిన్నమగుచు
వెలయు సత్యయుపన్యాస ♦ విధము నుపని
శౌరి రుక్మిణి కాజ్ఞనె ♦ సంగెబాఁప.

వ॥ అప్పుడు రుక్మిణీదేవియు,

ఆ. వె. ఏను ప్రాణనాథు ♦ నెపుడు మనంబున
దైవమనుచుఁ గొల్చు ♦ దాననేని
దృఢమనస్కనగుద ♦ త్రివతనేని యీ
తులసిదళము కృష్ణుఁ ♦ దూఁచుఁగాత.

వ॥ అనిపలికి తులసీదళంబును త్రాసునందుంచి.

బిలహరిరాగం - త్రిశ్రరూపకము.

తూఁచెఁబో శ్రీకృష్ణుఁ । దులసితో వైదర్భి॥ తూ॥
మేచకశరీరునఘు । మోచనుని దాసునన్॥ తూ॥

తులయందు పోర్చ్వగా | నిలచినపదార్థమా
వలంభోరవేయించి | జలము లం ఒల్లి
మిత్రి॥ జలజాత నయనపద | మూలమొుక్కి యాతనిచే
సెలవొంది మదినృ ! శ్రీహరి జపిల్లిలహరి॥ మా॥

తే. గీ. అండపిండ బ్రహ్మాండంబు ♦ లడఁగియుండు
నేజగన్నాథు చిఱుబొజ్జ ♦ నోజ నతనిఁ
జేరి కెయొనర్చి తా గురు ♦ సేవిదమాంచె
నౌర ! తులసి మహత్వమే ♦ మనఁగవచ్చు.

మంజరి.

హరినిఁదూపఁ గగ్గనవస్తు వ నిమ్మనిఁ కదా కోరినావు
సురమునీంద్ర యీ తులసిదళమును బల్గిగహింపుము నీవు
అని రుక్మిణియిచ్చిన తులసిదళము నౌనలభక్తిధరించి
వనజోదరు నుతియించె నారదుఁడు పరమానందముగాంచి

వ॥ అప్పుడు శ్రీకృష్ణుఁడు సత్యభామకిట్లనియె

సీ. ఇంతిరో ! నిన్ను నే ♦ నింతగాసించి జేసి
నావలంచు నీమది ♦ నవరుచలదు
నీకునా యెడఁగల ♦ నిస్తుల ప్రేమంబు
నేనెఱుగుదుఁగాని ♦ దాసికంటె
సర్వోత్తమంబగు ♦ సద్భక్తిఁ గలిగింప
నిది యొనర్చినవాఁడ ♦ నేన సూవె
యట్టి భక్తాగ్రిణి ♦ యగుటచేతనకాదె
పైదర్భి యింతటి ♦ వాసికెక్క

తే. గీ. అఖిలలోకాళి నావశ ♦ మగుచు వెలయు
నేను భక్తవశుండనై ♦ మెఁగుచుందు

నట్టి భక్తిప్రభావ మ ◆ త్యధికమగుట
నహమిక త్యజించి యిఁక భక్తు ◆ రాలవగుము.

తే. గీ. అని ప్రబోధంబు నొనరింప ◆ నపుడె భక్తి
యోగమును సాంగముగ నార ◆ దోపదిష్ట
మార్గముననొంది సత్యభా ◆ మావధూటి
ధన్యయయి హరినిట్లు కీ ◆ ర్తనమొనర్చె.

—◆ మంగళము. ◆—

జయమంగళంబు శౌరీ । శుభమంగళం మురారీ
రామా మనోవిహారీ । నిగమాంతర సంచారీ
వ్రజగజగమనాకమనా । ద్విజకులేశ గమనా
నిజభక్త దురితదమనా । రజనీచరవరశమనా
నాగరాజ హృదయాంతర । నళిన పీఠనిలయా । శ్రీ
రాఘవాంబాసుశయార్పిత । లలితకుసుమనిచయా॥

శ్రీ

శుభంభవతు-దిగ్విజయమస్తు-అఖండ మహాలక్ష్మీప్రసాద సిద్ధిరస్తు.

రాజ్యాభివృద్ధిరస్తు-మహామహీమండలాధిపత్య ప్రాప్తిరస్తు.

హరిః ఓం తత్సత్.

———



మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA120B121
పుస్తకం పేరు	శ్రీకృష్ణతులాభారము
తారీఖు	28/10/24
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	53
పెద్ద సైజు పేజీలు	no
ఖాళీ పేజీలు	II
లేని పేజీలు	NO
తయారు చేసినది	narma
పేజీలు విడదీసినది	narma
స్కాన్ చేసినది	Aswin
పరీక్ష చేసినది	HASIN
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	no
పరిస్థితి	good